# OVERALL REVIEW 1

# Lesson 61

## అప్పులివ్వటంలో అపూర్వ ప్రయోగం

బెంగుళూరు, ఆగస్టు 17.

స్వయం ఉపాధి కల్పనకై నిరుద్యోగులకు ఋణాలు ఇవ్వడంలో కెనరా బ్యాంకు ఇటీవల ఒక అపూర్వ ప్రయోగం చేసింది. హాసన్ జిల్లా లోని కరెహాళ్ళిలో కెనరా బ్యాంకు బ్రాంచి రంగాసెట్టి అనే ఒక వ్యక్తికి గాడిదలు కొనుక్కోడానికి వెయ్యి రూపాయలు ఇచ్చింది. అతను పది గాడిదలు కొన్నాడు. ఇళ్ళు కట్టేచోట ఇటుకలు ఇసుక మోసేందుకు, కొబ్బరి తోపులలో కొబ్బరికాయలు మోసేందుకు, ఇంకా ఇతర అవసరాలకు

## A NOVEL EXPERIMENT IN LENDING

Bangalore, August 17.

The Canara Bank did a novel experiment recently in providing loans to the unemployed under self-employment scheme. The Canara bank branch at Karehalli in Hassan district provided a loan of thousand rupees to an individual named Rangasetty to buy donkeys. He hired the donkeys to the people to carry the bricks and sand at the house-building sites, to carry the coconuts in the coconut gar

గాడిదలను కిరాయికి ఇచ్చేవాడు. గాడిదల మల మూత్రాలు కొబ్బరి తోపులకు మంచి ఎరువుగా పనికొస్తాయి. అందుచేత తోటల యజమానులు వాటిని తమ తోటల్లో రాత్రి పూట కట్టివేయించుకుని, ఉచితంగా మేత వేసేవారు. అంతే కాదు; ఒక రాత్రికి ఒక గాడిదకు 20 పైసల చొప్పున చెల్లించేవారు. ఆ విధంగా రంగాశెట్టి మేత ఖర్చు లేకుండా బాగా సంపాదించి, మరి 40 గాడిదలు కొన్నాడు.

dens and for purposes like that. The excreta of the donkeys serve as a very good manure to the coconut gardens. Therefore, the owners of those gardens used to have them tied in the gardens and feed them free. In addition to this, they used to pay twenty paise per donkey for one night. Thus, without any maintenace expenditure, Rangasetty could earn more and more and buy forty more donkeys.

## EXERCISES

**a.** Rewrite the following sentence replacing పుస్తకం by మందు, కాయితాలు and ఇల్లు.

ఈ పుస్తకం మీకు పనికొస్తుంది కాని నాకు పనికిరాదు.

**b**. Give alternative forms for the following by modifying the spelling or substituting the words/phrases without changing the meaning.

| | | | |
|---|---|---|---|
| కోసం | ...................... | నెట్టేయించాల్సొచ్చింది | ...................... |
| చెల్లించేవాళ్ళు | ...................... | ఊరికెనే | ...................... |
| అప్పు | ...................... | అందువల్ల | ...................... |
| అడిగేవాళ్ళు | ...................... | కొనుక్కోటం | ...................... |
| కట్టేయించుకుని | ...................... | ఇంకా | ...................... |

**c**. Rewrite the following sentence, using the verbs అడుగు, చెప్పు, ఇవ్వు and తే in the place the verb మాట్లాడు.

నేను మాట్లాడేందుకు వీలు లేకపోయింది.

**d**. Change the following sentences using చోట or చోటికి as shown in the model.

**Model** (అ) సుబ్బారావు ఎక్కడికి వెళ్తాడో అక్కడ నువ్వు ఉండు.
సుబ్బారావు వెళ్ళే చోట నువ్వు ఉండు.
(ఆ) రజని ఎక్కడ పరీక్ష రాస్తున్నదో అక్కడికి నేను వెళ్తాను.
రజని పరీక్షరాస్తున్న చోటికి నేను వెళ్తాను.

1. రవి ఎక్కడ ఉన్నాడో అక్కడ నేనూ ఉంటాను.
2. శారద ఎక్కడ చదువుతున్నదో అక్కడికి నువ్వు వెళ్ళకు.
3. ఇళ్ళు ఎక్కడ కడ్తున్నారో అక్కడికి అతను గాడిదలను తీసుకుపోతాడు.

**e**. Change the following sentences as shown in the model.

**Model** శర్మ మనతో రావటానికి ఒప్పుకున్నాడు.
శర్మ మనతో వచ్చేందుకు ఒప్పుకున్నాడు.

1. కమల ఇల్లు అద్దెకు ఇవ్వటానికి ఒప్పుకోలేదు.
2. సుశీల వీణ నేర్చుకోటానికి వెళ్ళింది.
3. వాళ్ళు సినిమా చూడటానికి ఎంత దూరమైనా వెళ్తారు.
4. అంత దూరం నడవటానికి నాకు శక్తి లేదు.

**f**. Answer the following questions.

1. గంటకు పది మైళ్ళ చొప్పున వెళ్తే నాలుగున్నర గంటలలో ఎంత దూరం వెళ్ళవచ్చు?
2. కిలో 18 రూపాయల 20 పైసల చొప్పున ఆరు కిలోల పంచదార ఖరీదు ఎంత?
3. మనిషికి నాలుగున్నర కిలోల చొప్పున ఐదుగురికి ఎంత పంచదార కావాలి?

**g**. Answer the following questions based on the text of the lesson.

1. కెనరా బాంకు ఆ వ్యక్తికి వెయ్యి రూపాయలు ఎందుకిచ్చింది?
2. అతను గాడిదలను ఏ పనులకు కిరాయికి ఇచ్చేవాడు?
3. అతను ఇంకా 40 గాడిదలను ఎలా కొనగలిగాడు?

## VOCABULARY

| | |
|---|---|
| అపూర్వ | unforeseen; novel (adj.) |
| స్వయం | self (adj.) |
| ఉపాధి | employment; livelihood |
| కల్పన | creating |
| కై | for; కోసం |
| నిరుద్యోగి | unemployed person |
| ఋణం | loan; అప్పు |
| బ్రాంచి | branch (n) |
| వ్యక్తి | a person |
| గాడిద | a donkey |
| కొనుక్కో | to purchase (for self) |
| చోట | at (in) a place |
| ఇటుక | a brick |
| ఇసుక | sand |
| తోపు | a garden; a grove |
| కిరాయి | hire (n) |
| మలమూత్రాలు | excreta |
| ఎరువు | manure (n) |
| పనికిరా | to be useful |
| యజమాని | owner |
| ఉచితంగా | free of cost; ఊరికెనే |
| మేత | fodder |
| చొప్పున | at the rate of |
| చెల్లించు | to pay; to remit |
| సంపాదించు | to earn |
| మరి | more; ఇంకా |